మారుతీనగర్‌లో సమస్యలు ఎన్నో!

- రోడ్లపై పారుతున్న మురుగునీరు
- అధ్వానంగా డ్రెయినేజీలు
- ఇబ్బందుల్లో స్థానికులు


రోడ్డు పక్కన నిలిచిన నీరు


మారుతీనగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని మారుతీనగర్‌లో సమస్యలకు నిలయంగా మారింది. కాలనీలో విశాలమైన రోడ్లు, భవనాలు, రోడ్లకు ఇరువైపులా చెట్లతో ప్రశాంతమైన వాతవారణం ఉన్నా.. డ్రెయినేజీలు అంతగా లేవు. అలాగే కాలనీలో చెత్త సేకరణ అంతంతే జరగడంతో కాలనీలో పరిసరాలు అధ్వానంగా మారాయి. మున్సిపాలిటీతో కాకుండా ప్రైవేట్ వారితో చెత్త సేకరణ చేపట్టారు. కాలనీలోని రోడ్ల మీదే మురుగునీరు ఏరులై ప్రవహిస్తుంది. ఓపెన్ ప్లాట్లలో వర్షపునీరు నిల్వ ఉండడంతోపాటు పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. దీంతో పాములు, క్రిమికీటకాలు సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుతీనగర్ పక్కన గంగాస్థాన్ కాలనీ ఉంటుంది. ఇందులో కూడా రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్నా ఎప్పుడు లీకేజీలు అవుతున్నాయి. రాకపోకల విషయంలో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు.

పర్యవేక్షణ చేయని అధికారులు

రోడ్ల మీద మురుగునీరు పారుతున్న విషయం మున్సిపల్ శానిటేషన్ అధికారులు తెలిసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు సరైనా పర్యవేక్షణ చేయకపోవడంతో సమస్యలు మరింతగా పెరిగిపోతున్నాయనన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, కాలనీలో సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

మోసపూరిత హామీలను నమ్మొద్దు

- ప్రజలు సీఎం కేసీఆర్‌ను విశ్వసిస్తున్నారు
- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- మోపాల్‌లో లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు, చెక్కులు అందజేత



మోపాల్‌లో ఇళ్లపట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే.. నిధుల మంజూరు పత్రాలను అందజేస్తున్న బాజిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కాంగ్రెస్ నాయకులు చెప్పే మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో మంగళవానం పేదలకు ఇళ్లపట్టాలను ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా బీఆర్ఎస్ పథకాలు అమలుచేస్తుందని, ఈవిషయాన్ని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జయనీ నెహ్రూ తన వద్దకు వచ్చి చెప్పారని గుర్తుచేశారు. త్వరలో గృహలక్ష్మీ పథకం అమలు చేస్తామని, సీఎం కేసీఆర్‌ను మనమందరం గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాలని కోరారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, వారంలో రెండు సార్లు మాత్రమే తనని కలవాలని ప్రజాప్రతినిధులకు పరోక్షంగా క్లాస్ తీసుకున్నారు. అంతకుముందు పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, వివిధ కులసంఘాలకు నిధుల ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ పథకాల లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

నిధుల ప్రొసీడింగ్ పత్రాల అందజేత

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి, నిజామాబాద్ రూరల్ మండలాలకు సంబంధించి వివిధ కుల సంఘాల సభ్యులకు నిధుల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంగళవారం పంపిణీ చేశారు. నాయకులు నీరడి పద్మారావు గారు, ఎస్సీ మాల సంఘం సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నక్కలగుట్టతండా ఉప సర్పంచ్ మోబీసింగ్ నాయక్ ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీని వీడి, బీఆర్ఎస్‌లో చేరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిజామాబాద్ రూరల్/సిరికొండ: రూరల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని పలు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంగళవారం అందజేశారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేసి, మాట్లాడారు. అలాగే సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను వీడీసీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు జనసమీకరణ


సమావేశంలో మాట్లాడుతున్న కాటిపల్లి నగేష్‌రెడ్డి

డిచ్‌పల్లి: హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో ఈనెల 17న నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి సభకు రూరల్ నియోజకవర్గం నుంచి భారీగా జనసమీకరణ చేయనున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూరల్ నియోజకవర్గం నుంచి పదివేల మందికిపైగా కార్యకర్తలను తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈమేరకు నేడు మండల కేంద్రంలోని కేఎన్ఆర్ గార్డెన్స్‌లో నియోజవకర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ పరిశీలకులు, బళ్లారి ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, మోపాల్ మాజీ మండల అధ్యక్షుడు రవి, ఎంపీటీసీ సీహెచ్.నర్సయ్య, మహిపాల్‌రెడ్డి, సుధాకర్, పెద్దోళ్ల శ్రీనివాస్, ఇబ్రహీం, శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లద్దె పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి



బాల్కొండ: సోయా పంటలో లద్దె పురుగు నివారణ కోసం రైతులు వెంటనే చర్యలు చేపట్టాలని ఏవో మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వన్నెల్(బి) గ్రామంలో మంగళవారం ఆయన సోయా పంటను పరిశీలించారు. పంటలో ప్రస్తుతం అధికంగా లద్దె పురుగు వస్తుందన్నారు. లద్దె పురుగు సోయా ఆకులో పత్రహరితాన్ని పూర్తిగా తినేస్తుందన్నారు. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. నివారణ కోసం విషపు ఎరాగా ఒక కిలో బెల్లం, 5కిలోల తవుడు, 250 గ్రాముల లార్విన్ కలిసి సాయంత్రం చల్లాలి. లేదా తయోడికార్బ్ 150 గ్రా. ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. పీఏసీఎస్ చైర్మన్ సురాజ్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డనేటర్ రాజేశ్వర్, ఉప సర్పంచ్ కిషన్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన



రెంజల్(బోధన్): మండలంలోని కళ్యాపూర్‌లో రైతులు సాగు చేస్తున్న వరి పంటను మంగళవారం బోధన్ ఏడీఏ సంతోష్ పరిశీలించారు. వరిలో బాక్టీరియా, ఎండు ఆకు తెగులు ఎక్కువగా ఉన్నట్లు ఆయన గుర్తించారు. దీంతో నివారణ చర్యలను, మందులను రైతులకు వివరించారు. ఏఈవో కవిత, రైతులు జలయ్య, అశోక్, విశ్వనాథ్‌లు ఉన్నారు.

సంక్షిప్తం

పశువులకు టీకాలు



సిరికొండ: మండలంలోని పోత్నూర్ గ్రామంలో పశువులకు ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలను మంగళవారం వేసినట్లు మండల పశు వైద్యాధికారి బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర సెక్రటేరియట్ సెక్షన్ అధికారులు పరిశీలించారు. సర్పంచ్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి



జక్రాన్‌పల్లి: విద్యార్థులు బాగా చదివి, ఉన్నతస్థాయికి ఎదగాలని పాట్కురి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పాట్కురి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఎస్సెస్సీ ఫలితాల్లో 10జీపీఏ సాధించిన జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వెన్నెల, వైశాలి, వైష్ణవిలకు మంగళవారం ఆయన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సర్పంచ్ జక్కం చంద్రకళా బాల్‌కిషన్, ఎంపీటీసీలు గంగారెడ్డి, మరియా సతీష్, ఎంఈవో శ్రీనివాస్ ఉన్నారు.

కళాశాల భూములపై విచారణ చేపట్టాలి

సుభాష్‌నగర్: చిట్టిమిల్ల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కళాశాల కోసం బోర్గాం(పి) వద్ద ఉన్న 4.22 ఎకరాల భూమిపై విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ నగర ఉపాధ్యక్షుడు సునీల్, దేవిక డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు నగరంలోని దక్షిణ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ట్రస్ట్ భూములను కొంతమంది వ్యక్తులు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. నాయకులు పవన్, రవీందర్, శివసాయి, మణికంఠ, రంజిత్, లహరి, తదితరులు పాల్గొన్నారు.

'మున్నూరుకాపు సత్రానికి' విరాళం



నిజామాబాద్ సిటీ: నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న మున్నూరుకాపు సత్రం భవన నిర్మాణం కోసం నగరంలోని ఒకటో డివిజన్ కార్పొరేటర్ కోర్వ లలిత గంగాధర్ మంగళవారం రూ. 51వేల ఆర్థికసాయం అందజేశారు. నిజామాబాద్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ తోట దశరథ్‌లు రూ. 51వేలు అందజేశారు. సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు సన్మానం



సుభాష్‌నగర్: నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం జరిగిన పార్టీ ఉమ్మడి జిల్లా సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను, పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా బోనాల ఊరేగింపు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నాగ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈసందర్భంగా మహిళలు పెద్దసంఖ్యలో బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. యాదవ సంఘం ప్రతినిధులు దేవర జనార్దన్, రాకేష్, రమేష్, గంగబాపు, సాయినాథ్, రాజేశ్వర్, పోతన్న, సాయన్న, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

క్లుప్తంగా

అణగారిన వర్గాలకు పార్టీల బాధ్యత అప్పగించాలి



డిచ్‌పల్లి: జనాభాలో 7శాతం కూడా లేని అగ్రకులాలు 7 పార్టీలకు నాయకత్వం వహిస్తున్నారని, 93శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలవారికి ఆయా పార్టీలకు నాయకత్వం వహించే అవకాశం ఇవ్వాలని ధర్మసమాజ్ పార్టీ (డీఎస్‌పీ) రూరల్ ఇన్‌చార్జి ప్రశాంత్ మహరాజ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో డీఎస్‌పీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం అగ్రవర్ణ రాజకీయపార్టీల దిష్టిబొమ్మను దహనం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాధికారం లక్ష్యంగా వచ్చే ఎన్నికల్లో ముందుకు సాగాలని కోరారు. నాయకులు మహేష్, మోహన్, ప్రశాంత్, మహిపాల్, దాసు, ప్రవీణ్, దిలీప్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమేళా ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని గౌతమ్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మంగళవారం మహిళా ఆరోగ్యమేళాను నిజామాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సరిత ప్రారంభించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుసేన మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్యమేళా నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేస్తామని, మందులు అందజేస్తామని తెలిపారు. సూపర్‌వైజర్ మేరీ హేమలత, ఏపీఎం సత్యనారాయణ, హెడ్ నర్స్ పద్మావతి, ఏఎన్ఎంలు ధనమ్మ, స్వర్ణలత, రాధ, లక్ష్మీ నర్సవ్వ, రజవ్వ, లాబ్ టెక్నీషియన్ రాజేష్ పాల్గొన్నారు .

డీఎస్ ఆరోగ్యం బాగుండాలని పూజలు



ఖలీల్‌వాడి: పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి డి శ్రీనివాస్(డీఎస్) ఆరోగ్యం కుదుటపడాలని డీఎస్ అభిమానులు మంగళవారం పోచమ్మగల్లీలోని పెద్ద పోచమ్మ మందిరంలో పూజలు నిర్వహించారు. డీఎస్ ఆయురారోగ్యాలతో ప్రజల ముందుకు రావాలని, త్వరగా కోలుకోవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు ధాత్రిక రమేష్, శ్రీహరిశర్మ, బంజా రమేష్, దిబికర్ రవీందర్‌లాల్, మారోజు గోవర్ధన్, కొండ శ్రీనివాస్, హనుమంత మోహన్ పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



జక్రాన్‌పల్లి: వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, దీంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో దేవిక సూచించారు. మండలంలోని మనోహరాబాద్‌లో మంగళవారం ఆమె వరి పంటలను పరిశీలించారు. వరిలో చీడపీడల నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. మోతాదుకు మించి యూరియా వాడకూడదని తెలిపారు. మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఏఈవోలు శివప్రసాద్, భాస్కర్, వెంకటేష్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు టికెట్ కేటాయించకపోవడం సరికాదు



జక్రాన్‌పల్లి: బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్‌లకు ఒక్క టికెట్ కూడా కేటాయించకపోవడం సరికాదని ముదిరాజ్ మహాసభ సభ్యులు పేర్కొన్నారు. మండలంలోని పడకల్‌లో మంగళవారం ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వబోమని తెలిపారు. ఎన్నికల్లో ముదిరాజ్‌లకు అవసరమైన టికెట్లు కేటాయించిన పార్టీలకే తమ మద్దతు ఉంటుందన్నారు. అదేవిధంగా ముదిరాజ్‌లను బీసీ (డి)నుంచి బీసీ (ఏ)లోకి మార్చాలని డిమాండ్ చేశారు. నాయనకులు జక్కం కార్తీక్, యాటకర్ల గణేష్, శ్రావణ్, అనిల్, రాకేష్, పవన్, చిన్నయ్య, అరుణ్, జితేష్, మహేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



జక్రాన్‌పల్లిలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు.. నగరంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న సిబ్బంది

జక్రాన్‌పల్లి/నిజామాబాద్‌నాగారం/మోపాల్(నిజామాబాద్‌రూరల్): తమను ప్రభుత్వం పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజు కొనసాగింది. నగరంలో నిర్వహించిన సమ్మెలో సీఐటీయు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మోపాల్‌లో రోడ్డుపై ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి అంగన్‌వాడీలు తమ సమస్యలను వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తుంటే, కేంద్రాల తాళాలు పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో వారు ఏసీపీ కిరణ్‌కుమార్‌కు విన్నవించారు. కేంద్రాల తాళాలు పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.


ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు


మోపాల్ మండల కేంద్రంలో..

నూతన కార్యవర్గం ఎన్నిక

ది ఎడిటర్స్ అసోసియేషన్..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింగోజు దేవిదాస్, ప్రధాన కార్యదర్శిగా కుంచం శ్రీనివాస్, కోశాధికారిగా నరోటి సురేందర్, ఉపాధ్యక్షులుగా దుర్గం జగన్, కానుకంటి శివప్రసాద్, సిరిగాధ ప్రసాద్, సహాయ కార్యదర్శిగా మండే మోహన్, రాపల్లి రాజాలింగం, దేవల్ రవిబాబు, సలహాదారులుగా జమాల్పూర్ గణేష్, బైసా రామదాసు, కోయాల్కర్ రామ్ దయానంద్, కందుకాల శివకుమార్‌గౌడ్, రాపెల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ధ్యావర నర్సయ్య, లక్కం మనోజ్‌రెడ్డి, పోతు శివప్రసాద్, లక్ష్మీ నరసయ్య, నర్సాగౌడ్, విజయ్ ఎన్నికయ్యారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం..



జిల్లా అధ్యక్షుడు రమేష్.. ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

నిజామాబాద్‌అర్బన్: జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అలాల్ పోశన్న, జిల్లా అధ్యక్షుడిగా కేశపురం రమేష్, ప్రధాన కార్యదర్శిగా సైదు లక్ష్మణ్, కోశాధికారిగా మల్లిఖార్జున్, అసోసియేట్ అధ్యక్షులుగా అంగడిబాబన్న, చిన్నయ్య, రవీందర్, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, శ్రీదేవి, విజయలక్ష్మి, కార్యదర్శులుగా సాయిరాం, రాజన్న, మహిళ కార్యదర్శులుగా ఇందిర, జమున, మహేష్ ఎన్నికయ్యారు.

బోగస్ ఓటర్ల నమోదును నిలువరించాలి

బోధన్: నియోజకవర్గంలో బోగస్ ఓటర్ల నమోదును నిలువరించాలని బీఎస్పీ బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగాడే పాండు అధికారులను కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. నకిలీ ఓటర్ల నమోదుకు యత్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 18సంవత్సరాలు నిండిన వారికి ఎన్నికల కమిషన్ కొత్తగా ఓటరుగా నమోదుకు అవకాశం కల్పించిన నేపథ్యంలో ఈ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,750	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	56,150	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	16	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	25	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	18	40
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	25	50	బీట్‌రూట్	35	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	45	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	25	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జవాన్(తెలుగు)- 1.10
	జవాన్(హిందీ)- 4.10,7.20,10.30
స్క్రీన్-2	ఖుషి(తెలుగు)- 10.20 ,4.20,10.30
	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)-1.25,7.30
స్క్రీన్-3	జవాన్(తెలుగు)- 10.15, 4.30,7.35, 10.35
	జవాన్(హిందీ)- 1.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15
స్క్రీన్-2	జవాన్(హిందీ)-10.30,5.40,9.15
	జవాన్(తెలుగు)-2.05
స్క్రీన్-3	జవాన్(తెలుగు)- 11.05
	ఖుషి(తెలుగు)- 2.40,6.05
	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి 9.30
స్క్రీన్-4	జవాన్(హిందీ)- 9.45
	ది నన్-2(ఇంగ్లీష్)- 1.50,7.35
	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి 4.25
	ఖుషి -10.10
దేవి	ఖుషి
నటరాజ్	జవాన్(హిందీ)
లలితామహల్	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
విజయ్	జవాన్(తెలుగు)